
www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
08 అక్టోబర్ 2025
సంపుటి:3 సంచిక: 280

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ఊపందుకున్న లోకల్ వార్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు
స్థానిక సంస్థల ఎన్నికలు
రాజకీయాలు ఊపందుకున్నాయి
ప్రచ్ఛన్నయుద్ధం మొదలైంది
బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య యుద్ధం
ప్రజలను అడుగడుగున మోసం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయాలు ఊపందుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను తమవైపు మరల్చుకోవడం కోసం అధికార ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం మొదలైంది. ఇప్పటికే బీఆర్ఎస్ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మిగతా 2లో..






# మనసంతా బీసీలపైనే

## బుధవారం హైకోర్టులో విచారణ

బీసీ 42శాతం రిజర్వేషన్ల అంశం.. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం
సామాజిక న్యాయం దిశగా.. ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా
సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షణ.. సీనియర్ అడ్వకేట్‌తో మాట్లాడారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది.

ఇటీవల సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది.

మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు.బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి అదే విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు.

హైకోర్టులో రేపు జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొననున్నారు.

మిగతా 2లో..



## మాటల మంటలు

తెలంగాణ కాంగ్రెస్‌లో షాకింగ్ ఘటన
వివేక్, పొన్నం ప్రభాకర్‌పై ఆరోపణలు
పక్కనే కూర్చుంటే లేచిపొమ్మన్నారు
పొన్నం తన తీరు మార్చుకోవాలి
అడ్లూరి వీడియోను విడదల చేశారు
నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్నా

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ కాంగ్రెస్‌లో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్.. సహచర మంత్రులు వివేక్, పొన్నం ప్రభాకర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తాను పక్కనే కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోవడమేంటని ప్రశ్నించారు. పొన్నం తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పొన్నం ఎపిసోడ్‌పై మంత్రి అడ్లూరి వీడియోను విడదల చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తాజాగా మాట్లాడుతూ..'నేను మిగతా 2లో..



## 15 మంది టూరిస్టులు మృతి

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం
బస్సుపై విరిగిపడ్డ కొండ చరియలు
ఘటనలో 15 మంది దుర్మరణం
పలువురికి తీవ్ర గాయాలు
ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్
రాత్రి పూట జరిగిన ప్రమాదం
సహాయక చర్యలకు ఆటంకం

విశాలభారతి, జాతీయం: హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. టూరిస్ట్ బస్సుపై కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 15 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న సహాయక సిబ్బంది.. ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. రాత్రి పూట కావడంతో మిగతా 2లో..

## రేవంత్ నయవంచకుడు

### స్థానిక సంస్థలు, జూబ్లీహిల్స్ ఎన్నికలు

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆరోపణలు 02
ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు
కాంగ్రెస్‌ను తిప్పికొట్టడం ఖాయం
ఆర్టీసీ ప్రైవేటీకరణ యత్నాలు
ఫ్రీ బస్సు ఇచ్చి, ఛార్జకు డబుల్ రేటు
ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు



## నవీన్ వైపే సీఎం రేవంత్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక
నోటిఫికేషన్ వచ్చేసింది
ఎన్నికల కోడ్ అమల్లోకి
కాంగ్రెస్ పార్టీకి ఈసీ షాక్
నవీన్ యాదవ్‌పై కేసు
వ్యూహాల్లో పార్టీలు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేడెక్కింది. నోటిఫికేషన్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. పార్టీల నేతలు ఏం చేసినా అడ్డంగా బుక్కైపోతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి ఈసీ షాక్ ఇచ్చింది. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న పార్టీలు తమతమ వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. లేటెస్టుగా మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంత ఎన్నికల అధికారి రజినీకాంత్‌రెడ్డి. దీంతో ఆయనపై పోలీసులు మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌పై చంద్రబాబు ఫోకస్

తెలంగాణ రాజకీయాలపై సీబీఎన్
పార్టీని బలోపేతం చేసే చర్యలు
ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక
తెలంగాణ తెలుగుదేశం నేతలు
ముఖ్యమంత్రి నివాసానికి
ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో ఇప్పుడు జూబ్లీహిల్స్ బై పోల్ కీలకంగా మారుతోంది. ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకం అయింది. సీఎం రేవంత్ ఇక్కడ గెలుపు పైన పట్టుదలతో ఉన్నారు. సిట్టింగ్ సీటు నిలబెట్టుకొనేలా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఇదే సమయంలో బీజేపీ అభ్యర్థి ఖరారు పైన కసరత్తు చేస్తోంది. కాగా, మిగతా 2లో..



## బాలికను రేప్ చేసి చంపేశారు

02



# మాటల మంటలు

**( మొదటిపేజీ తరువాయి )**

పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల ప్రొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి.

నేను మంత్రి కావడం, మా సామాజిక వర్గంలో పుట్టడం తప్పా?. నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తాను. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లి పోతున్నాడు. ఇది ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. పొన్నం అంటుంటే సహచర మంత్రిగా ఉన్న వివేక్ కనీసం ఖండించలేదు. వివేక్ కొడుకును దగ్గరుండి ఎంపీగా గెలిపించాం కదా?. ఇది కూడా గుర్తులేదా?. కాకా వెంకటస్వామి నుంచి ఆ కుటుంబంతో అనుబంధం ఉంది. కానీ, వివేక్‌ది ఇదేం పద్ధతి అని ప్రశ్నిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి. రాజకీయంగా ఆయన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వీడియో నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా స్పందించారు. ''అడ్లూరిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. నా వాఖ్యలు వక్రీకరించారు. ఇదంతా బీఆర్ఎస్ కుట్ర. ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు'' అని అన్నారాయన. అడ్లూరి వీడియోలో.. 'నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల ప్రొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామాజిక వర్గంలో పుట్టడం తప్పా?.. ..నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడు. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. ఇది ఎంత వరకు కరెక్ట్' అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి. పొన్నం పేరిట వైరల్ అయిన వీడియోలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అందరూ వచ్చారు. కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే చెందిన సహచర మంత్రి ఒకరు సమయానికి రాలేకపోయారు. దీంతో పొన్నం అసహనానికి లోనయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో.. 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు ఆ..దున్నపోతు గానికి' అంటూ పొన్నం అన్నట్లు ఉంది.

**టీపీసీసీ చీఫ్ ఫోన్..**

మరోవైపు.. కాంగ్రెస్ నేతల మధ్య జరుగుతున్న పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టి సారించారు. విషయం తీవ్రతరం కాకుండా రంగంలోకి దిగి.. తాజాగా మంత్రులు పొన్నం, అడ్లూరికి ఫోన్ చేసి మాట్లాడినట్టు తెలిసింది. ఇద్దరు నేతలు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. మంత్రి పొన్నం వ్యాఖ్యలను మంత్రి శ్రీధర్ బాబు తప్పుబట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదంటూ శ్రీధర్ బాబు సూచించారు. ఇక, తన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం క్లారిటీ ఇచ్చారు. తన వక్రీకరించారని తెలిపారు. అడ్లూరిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయలేదని చెప్పుకొచ్చారు.

# జూబ్లీహిల్స్‌పై చంద్రబాబు ఫోకస్



**( మొదటిపేజీ తరువాయి )**

జూబ్లీహిల్స్ ఎన్నిక పైన టీడీపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తిగా మారాయి. ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ నిర్ణయం కీలకంగా మారుతోంది. wఅయితే, ఇదే సమయంలో ఊహించని ట్విస్ట్ తెర మీదకు వచ్చింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరు ఇప్పుడు హోరాహోరీగా మారుతోంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థిని ఖరారు చేసింది. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దించింది. ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాంగ్రెస్ ముగ్గురు పేర్లను ఏఐసీసీకి పంపింది. అందులో నవీన్ యాదవ్ పేరు ఖాయమని ప్రచారం సాగుతోంది. బీసీనే బరిలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఎంఐఎం పోటీ చేయటం పైన ఇంకా స్పష్టత రాలేదు. కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంఐఎం తమకు మిత్రుడుగానే చెబుతున్నారు. ఇక.. బీజేపీ అభ్యర్థి విషయంలో ఏర్పాటైన కమిటీ రేపు నిర్ణయం ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో టీడీపీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పైన కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలో పోటీ చేయాలని తెలంగాణ టీడీపీ నేతలు అధినేత చంద్రబాబుపై ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న టీడీపీ ఇక్కడ పోటీ చేయదని.. బీజేపీకి మద్దతు ఇస్తుందని అందరూ అంచనా వేసారు. కాగా.. మాగంటి గోపీనాథ్ 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. సామాజిక సమీకరణాలు..ఏపీ నుంచి వచ్చి స్థిర పడిన వారి సంఖ్య ఇక్కడ ఎక్కువగా ఉండటంతో... టీడీపీ నుంచి నందమూరి సుహాసిని బరిలోకి దిగితే కలిసి వస్తుందని తెలంగాణ టీడీపీ నేతలు భావిస్తున్నారు. దీంతో.. మంగళవారం చంద్రబాబుతో టీడీపీ నేతలు సమావేశం కానున్నారు. అటు బీజేపీ నేతలు తామే పోటీ చేస్తామని చెబుతున్నారు. బీజేపీ పోటీ చేస్తే వారికే మద్దతు ఇవ్వాలని చంద్రబాబు స్పష్టం చేసే అవకాశం ఉంది. తెలంగాణ లో 2023 ఎన్నికల్లోనూ టీడీపీ దూరంగా ఉంది. ఇప్పుడు ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో.. తెలంగాణ టీడీపీ నేతలకు చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. బీజేపీ అభ్యర్థి గెలుపు కు సహకారం అందించాలని చంద్రబాబు సూచించే అవకాశం కనిపిస్తోందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. బీజేపీ అభ్యర్థికి టీడీపీ, జనసేన సైతం ప్రచారం చేయటం ఖాయమని భావిస్తున్నారు. ఇక.. కాంగ్రెస్ నుంచి బీసీ... బీఆర్ఎస్ నుంచి సునీత ఖరారు కావటంతో బీజేపీ నుంచి ఏ వర్గానికి సీటు ఇస్తారనేది కీలకంగా మారుతోంది. అయితే.. జూబ్లీహిల్స్ లో టీడీపీ పోటీ చేసే అంశం పైన చంద్రబాబు భేటీలోనే స్పష్టత వస్తుందనేది మరో వాదన. దీంతో.. జూబ్లీహిల్స్ లో త్రిముఖ పోరుగా మారుతోంది. టీడీపీ ప్రభావం స్పష్టంగా ఉంటుందని అంచనా. దీంతో.. ఈ ఉప ఎన్నిక విషయంలో టీడీపీ, బీజేపీ మధ్య చోటు చేసుకునే పరిణామాలపైన ఆసక్తి నెలకొంది.

# రేవంత్ నయవంచకుడు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



స్థానిక సంస్థలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌పై తీవ్ర కోపంతో ఉన్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను తిప్పికొట్టడం ఖాయం అని జోష్యం చెప్పారు. బస్సు చార్జీల పెంపు, ఆర్టీసీ ప్రైవేటీకరణ యత్నాలపై రేవంత్ రెడ్డిని నిలదీశారు. భార్యకు ఫ్రీ బస్సు ఇచ్చి, భర్తకు డబుల్ రేటు, పిల్లల బస్ పాస్‌ల ఛార్జీలు పెంచడం కాంగ్రెస్ మోసం అని తెలిపారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడమే రేవంత్ రెడ్డి 'ఇన్నోవేటివ్ థింకింగ్' అని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలైనా ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ప్రకటించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. 22 నెలల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి చేసిన మోసం ప్రజలందరికీ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలకు ఇంకా బాగా అర్థమైందని తెలిపారు. '22 నెలల్లో కొత్త రోడ్లు వేయడం, కొత్త బ్రిడ్జిలు కట్టడం కాదు కదా, ఉన్న రోడ్లను కూడా కనీసం మెయింటైన్ చేసే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు. ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదు కాబట్టి ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. ఇది వీళ్లు వాళ్లు అని కాకుండా అన్ని వర్గాల ప్రజల్లోనూ ఈ కోపం కనిపిస్తోంది' అని మాజీ మంత్రి కేటీఆర్ వివరించారు. ఆటో డ్రైవర్లు, నిరుద్యోగులు, మహిళలను రేవంత్ రెడ్డి వంచించాడని మండిపడ్డారు. 'ఆటో డ్రైవర్లను అడిగితే కాంగ్రెస్ ఏ రకంగా వారి కడుపు మీద కొట్టిందో చెప్తారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేశారు. మహిళలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పెన్షన్ పెంపు మోసమే. ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు చేయని రేవంత్ రెడ్డికి ఓట్లు అడిగే అర్హత లేదు' అని మాజీ మంత్రి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ మళ్లీ బీఆర్ఎస్ పార్టీ మంచి మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్‌లో శ్మశాన వాటిక విషయంలో రేవంత్ రెడ్డి చెప్పుకునేది సిగ్గుచేటని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల మోసాలు కాంగ్రెస్ చేస్తూనే ఉంటుందని, ప్రజలు తిప్పి కొడుతూనే ఉంటారని చెప్పారు. బస్సు ఛార్జీలు పెంచడం ఉచిత బస్సు నష్టాలను భర్తీ చేసుకోవడం కోసమేనని కేటీఆర్ వివరించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల కోపం రాబోయే ఎన్నికల్లో ప్రతిబింబిస్తుందని, దాన్ని తప్పకుండా రేవంత్ రెడ్డి అనుభవించక తప్పదని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

# బాలికను రేప్ చేసి చంపేశారు




**నల్లగొండలో దారుణం జరిగింది**
**మైనర్ బాలికను దారుణంగా**
**కళాశాలలో ఇంటర్ చదువుతోంది**
**గడ్డం కృష్ణతో పరిచయం**
**ఆరు నెలలుగా ప్రేమించుకున్నారు**
**స్నేహితుడి రూమ్‌కి తీసుకెళ్లాడు**
**ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నల్లగొండలో దారుణం జరిగింది. ఇంటర్ చదువుతున్న మైనర్ బాలికను రేప్ చేసి హతమార్చాడు ఓ యువకుడు. అన్నరెడ్డి గూడెంకు చెందిన 17ఏళ్ల బాలిక డైట్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఈ క్రమంలోనే టాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న గుట్టకింద అన్నారంకు చెందిన గడ్డం కృష్ణతో పరిచయం ఏర్పడింది. ఆరు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకున్నారు. అయితే ఇదే చనువుతో కళాశాలకు వెళ్తున్న ప్రయేసిని సోమవారం ఉదయం 8:30కి స్నేహితుడి రూమ్‌కి తీసుకెళ్లాడు కృష్ణ. శమ్‌స్‌నగర్ రోడ్ నెం.8 వద్ద వాటర్ ట్యాంక్ పక్కనే కిరాయి గదిలో ఉదయం 9 గంటలకు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఇద్దరిమధ్య వివాదం చోటు చేసుకోగా బాలికను అక్కడే చంపేశాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి వెళ్లిన డీఎస్పీ శివరాం రెడ్డి.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. అయితే ఒక్కడే ఈ దారుణానికి పాల్పడ్డాడా? లేక ఇంకెవరైనా సహాయం చేశారా అనే వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. నెల్లూరు నగరంలో జంట హత్యలు తీవ్ర కలకలం రేపాయి. రంగనాయకులపేట గుడి సమీపంలోని తిక్కన పార్కు ప్రాంతంలో వారధి జాఫర్ సాహెబ్ కాలువ వద్ద ఇద్దరు యువకలను దారుణంగా హత్య చేశారు. యువకులను హత్య చేసి మృత దేహాలను కాలువలో పడేశారు.అటుగా వెళ్తున్న స్థానికులు మృతదేహాలను చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్రైమ్ స్పాట్‌ను పరిశీలించారు. ఇద్దరు యువకులను దుండగులు కర్రలతో కొట్టిచంపి, పెన్నానదిలో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా డి.ఎస్.పి సింధుప్రియ సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు యువకులను గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో కొట్టి హత్య చేసినట్లు తెలుస్తుందన్నారు. సంఘటన స్థలంలో విరిగిన కర్రలు, రక్తపు మరకలు గుర్తించినట్లు తెలిపారు. గ్రూపుల మధ్య పాతకక్ష్యల కారణంగానే వారిని హత్య చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# నవీన్ వైపే సీఎం రేవంత్

**( మొదటిపేజీ తరువాయి )**

క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేయడమే అందుకు కారణం.

ఈ అంశాన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి చర్యగా భావించారు ఎన్నికల అధికారులు. ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నవీన్ యాదవ్‌పై బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు రిజిస్టర్ అయ్యింది. ఈసీ నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న వేళ నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు కావడంతో ఆ పార్టీ నేతలు షాకయ్యారు. కాంగ్రెస్ నుంచి టికెట్ రేసులో ఆయన ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన పై కేసు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. నవీన్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఎంపీ రఘునందన్ రావు ఈసీకి ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

ఇక ఉపఎన్నికల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ బైపోల్‌లో బీఆర్ఎస్ తన అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల పేర్లు బుధవారం లేదా గురువారం ప్రకటించే అవకాశముంది. కాంగ్రెస్ పార్టీలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక తుది దశకు చేరుకుంది. మంగళవారం మధ్యాహ్నం పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షితో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి జూమ్ లో సమావేశంకానున్నారు. దీని తర్వాత రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. బీసీలకే టికెట్టు అంటూ క్లారిటి ఇచ్చారు పిసిసి చీఫ్ మహేష్‌కుమార్. సోమవారం బెంగుళూరులో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. అదే సమయంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై చర్చించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నమాట. మంగళవారం మధ్యాహ్నం తర్వాత అభ్యర్థి ఎవరన్నది తేలిపోనుంది.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీ కసరత్తు మొదలుపెట్టింది. బీజేపీ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ చేయనుంది త్రిసభ్య కమిటీ. సీనియర్ నేతలు, డివిజన్ అధ్యక్షులతోపాటు కార్పొరేటర్ల అభిప్రాయాలను తీసుకోనుంది కమిటీ. మంగళవారం సాయంత్రం అధిష్ఠానానికి ఓ నివేదిక ఇవ్వనుంది. బుధ లేదా గురువారాల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. రేసులో దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, విజయ, పద్మలు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఇవాల నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో నవీన్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేస్‌లో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని.. ఉప ఎన్నికలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానంటూ బొంతు రామ్మోహన్ తెలిపారు.

ఇదిలా ఉంటే అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. హైదరాబాద్‌లో పార్టీ బలహీనపడిందనే అంచనాల మధ్య అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికను గెలుచుకున్న ఆ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ గెలుపే మంత్రంగా ముందుకెళ్లనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు దీనిపై ఇప్పటికే ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మంత్రులు గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ ఛైర్మన్లు, సీనియర్ నేతలు రంగంలోకి దిగి పని మొదలు పెట్టారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనతో పార్టీ నేతలు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, పేర్లను పరిశీలించారు.. అయితే సీఎం రేవంత్ నవీన్ వైపే ఆసక్తి చూపించినట్లు తెలిసింది.

# బానోత్ రమేష్‌కు పీహెచ్.డీ పట్టా


**బయ్యారం గర్వభూమిగా మారిన ఘనత**

**బయ్యారం: విశాలభారతి:**



విద్యా రంగంలో బయ్యారం పేరు మరోసారి ప్రతిష్ఠాత్మకంగా వెలుగొందింది. ఈ గ్రామానికి చెందిన యువకుడు బానోత్ రమేష్ తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుంచి పీహెచ్.డీ. పట్టా సాధించి కీర్తి తెచ్చుకున్నాడు. "హైదరాబాద్ రాష్ట్ర స్థాయి పురుష అథ్లెట్లలో వెయిట్ ట్రైనింగ్ తీవ్రతలు, ఫ్రీక్వెన్సీల ప్రభావం – ఎంపిక చేసిన మోటార్ ఫిట్నెస్ మరియు శారీరక శాస్త్రీయ వేరియబుల్స్‌పై అధ్యయనం" అనే అంశంపై చేసిన ఆయన పరిశోధన విశేషంగా ప్రశంసించబడింది. ఈ పరిశోధనకు డా. ఏ. అంబానందన్ గైడ్‌గా మార్గనిర్దేశం చేయగా, ప్రొఫెసర్ డా. కె. శివకుమార్ ప్రోత్సాహం అందించారు. ప్రొఫెసర్ డా. ఎస్. మనికండన్ బాహ్య పరిశీలకుడిగా విలువైన సూచనలు చేశారు. రమేష్ ప్రస్తుతం గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. తన విజయానికి కుటుంబం, గురువులు, స్నేహితుల మద్దతే కారణమని రమేష్ పేర్కొన్నాడు. ఈ విజయంతో బయ్యారం గ్రామ ప్రజలు ఆనందంలో మునిగిపోయారు. "మన ఊరి బిడ్డ దేశస్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం" అంటూ గ్రామ పెద్దలు అభినందించారు. రమేష్ సాధన యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని స్థానికులు తెలిపారు.

# 15 మంది టూరిస్టులు మృతి



**( మొదటిపేజీ తరువాయి )**

సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఇక గాయపడిన వారిని అంబులెన్స్‌ల్లో దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో మంగళవారం సాయంత్రం ఈ ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న బల్లు వంతెన సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కొండపై నుంచి భారీ మొత్తంలో మట్టి, బండరాళ్లు ఒక్కసారిగా జారి పడటంతో.. మారోటన్-కలౌల్ మార్గంలో వెళ్తున్న ప్రైవేట్ టూరిస్ట్ బస్సును పూర్తిగా కప్పేశాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 15 మంది మృతి చెందినట్లు బిలాస్‌పూర్ డిప్యూటీ కమిషనర్ రాహుల్ కుమార్ తెలిపారు. మరో ముగ్గురిని సురక్షితంగా బయటికి తీసినట్లు ఆయన వెల్లడించారు. ప్రమాద సమయంలో ఆ టూరిస్ట్ బస్సులో 30 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంఘటనా స్థలానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వైరల్ వీడియోలను బట్టి చూస్తే..ప్రమాదంలో బస్సు బాగా శిథిలమై పోయిన భాగం కనిపిస్తోంది. చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి రెస్క్యూ సిబ్బంది జేసీబీ సహాయంతో మట్టి, రాళ్లను తొలగిస్తున్నారు. ప్రమాదం జరిగిన చోటుకు..పోలీసులు, ఫైర్ సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు చేరుకుని.. శిథిలాలను తొలగించి వాటి కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలంలో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో జనం అక్కడికి వచ్చి గుమిగూడారు. ఇప్పటికే సహాయ చర్యల కోసం జెసిబి యంత్రాలు శిథిలాలను తొలగించాయి. అంబులెన్స్‌లు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ప్రమాదంలో ఎంత మంది వరకు మరణించారనేది సరిగ్గా తెలియలేదు. ప్రాథమిక నివేదికల ప్రకారం.. ఇప్పటి వరకు 15 మంది మరణించారని తెలుస్తుంది. ప్రమాదంపై ముఖ్యమంత్రి ఠాకూర్ సుఖ్‌విందర్ సింగ్ సుఖు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు ఆయన సంతాపం తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి సాధ్యమైన అన్ని సహాయాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాలని, వారి చికిత్సకు తగిన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం సిమ్లా నుంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఊపందుకున్న లోకల్ వార్

**( మొదటిపేజీ తరువాయి )**

ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చాలా బాకీలు ఉన్నదని కాంగ్రెస్ బాకీకార్డును ఆవిష్కరించి గ్రామ గ్రామాన ప్రజలకు పంపిణీ చేస్తోంది.

**బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్...**

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం వస్తే ఈ కార్డులు చూపించి నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. ప్రజలను అబద్ధపు హామీలతో నమ్మించి అడుగడుగునా మోసం చేశారని, కాంగ్రెస్ మోసాల గురించి ప్రజలు ఎన్నికలకు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ప్రశ్నించాలని బీఆర్ఎస్ పిలుపునిస్తోంది. ఇక ఇదే సమయంలో బి ఆర్ ఎస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ధోఖా కార్డును ఆవిష్కరించింది.

**బీఆర్ఎస్ ధోఖాలపై నిలదీయాలన్న కాంగ్రెస్...**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను అడుగడుగున మోసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం తప్ప బి ఆర్ ఎస్ ఏం చేసిందో చెప్పాలని నాయకులు సైతం ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ధోకా కార్డులను ఇంటింటికీ పంచి, బీఆర్ఎస్ నేతలు ఓట్ల కోసం వస్తే వాటిని చూపించి మీరేం చేస్తారో చెప్పాలని నిలదీయాలని కాంగ్రెస్ చెప్తోంది.

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం లక్షల కోట్ల అప్పులమయం...**

మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులమయంగా మార్చారని, కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని కాంగ్రెస్ మండిపడుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ధోకా కార్డును విడుదల చేసి ప్రచారం మొదలుపెట్టింది. ప్రజలలోకి ఈ కార్డును తీసుకువెళతామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు.

**ఒకరు బాకీ కార్డు, ఒకరు ధోఖా కార్డు...**

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపైన బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వారికి బుద్ధి రాలేదని బీఆర్ఎస్ నేతల తీరు పైన మండిపడుతున్నారు. ఇక మొత్తానికి ఒకరు బాకీ కార్డుతో వెళితే మరొకరు ధోఖా కార్డుతో ప్రజలలోకి వెళుతున్నారు. ప్రజలు ఇద్దరిలో ఎవరి మాట నమ్ముతారు? ఎవరికి ఓటు వేసి పట్టం కడతారు అనేది మాత్రం తెలియాల్సి ఉంది.

# మనసంతా బీ బీ బీసీల పైనే సీలపైనే సీలపైనే

**( మొదటిపేజీ తరువాయి )**

బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి.





# సీఎంకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

నర్సింగ్ మండలం కోకాపేట్ కు చెందిన టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి ముంగి అన్న అయిన రాహుపతి రెడ్డి కొడుకు ముంగి హేందర్ రెడ్డి వివాహానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పార్టీ ఆశీర్వదిస్తే ప్రజల రుణం తీర్చుకుంటా..

**సిరోల్ , విశాలభారతి:**



మహబూబాద్ జిల్లా సిరోల్ మండల జడ్పిటిసి ఎస్టీ రిజర్వ్ కావడంతో విద్యావంతుడైన భూక్య రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం ఈ విషయంపై రమేష్ నాయక్, నీ కలిసి అడగగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ఎంతోమంది నాయకులను గెలిపించుకుంటూ వచ్చానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీలో ఉన్నన్ని నాళ్ళు అతని ప్రధాన అనుచరుడుగా ప్రచార కమిటీ బాధ్యత తీసుకొని ఉప్పుడి ఉపవాసం ఉండి గెలిపించాను ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి పార్టీ మారి టిఆర్ఎస్ లోకి పోయాడని కానీ నేను అప్పటినుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని గత స్థానిక ఎలక్షన్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత స్థానిక ఎలక్షన్లో ఎంపిటిసి అభ్యర్థిగా బీఫామ్ ఇస్తానని చివరి క్షణాల్లో కొంతమంది నాయకులు మోసం చేసి వేరే అభ్యర్థికి బీఫామ్ ఇచ్చారని అతను ఓడిపోయాడని అన్నారు . అయినా మొక్కపోని దీక్షతో నేను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగానని అప్పటి అధికార టీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీని ఇచ్చానని అన్నారు. ఇప్పటికీ పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తూ నాన్నని గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక కేసులు పెట్టి వేధించిన కాంగ్రెస్ పార్టీని విడ లేదని కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని పోయిన రెండు సంవత్సరాల క్రితం అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామచంద్రనాయక్ , బీఫామ్ రాగ ఆయన వెంట వెన్నంటి ఉండి పార్టీ కోసం అహర్నిశ శ్రమించి ఎమ్మెల్యే గెలుపులో భాగస్వామిని అయ్యానని అన్నారు. నూతన సిరోల్ మండలం జడ్పిటిసి స్థానం ఎస్టీ రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ ఇస్తే బరిలో ఉంటానని అన్నారు పార్టీలు మారేవారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే నా పోరాటం ఆగదని స్వతంత్ర అభివృద్ధిగా బరిలో దిగుతానని ఘాటుగానే అన్నారు.

# మురికిలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**







పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలు గడిపే దైనందిన జీవితం తీవ్ర ఇబ్బందులుగా మారింది. మురుగునీరు, చెత్త సేకరణలో లోపాలు, రోడ్ల గుంతలు, వీధి లైట్ల పని లేకపోవడం వంటి సమస్యలు స్థానికులను క్షోభ కలిగిస్తున్నాయి. పసుమాముల గ్రామం కళానగర్ లోని పరిస్థితి అత్యంత ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ డ్రైనేజీ పైపులు మూసుకుపోయి మురుగునీరు రోడ్లపైకి ఎగసిపడుతూ పది రోజులుగా నిలిచింది. కాలనీవాసులు "ఇంటిలో ఉండక, బయటకు రావడానికే ఇబ్బంది పడుతున్నాం. మురుగునీరు, దోమలు, ఈగలతో సమస్య పెరిగింది. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద అంబర్‌పేట్ పరిధిలోని శాంతినగర్, నేతాజీ నగర్, రామకృష్ణపురం, పసుమాముల సాయి విహార్ కాలనీ వంటి ప్రాంతాల్లో కూడా పరిస్థితి దుస్థితిగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. రోడ్లు గుంతలతో నిండిపోయి వర్షాకాలంలో పార్క్ చేసే స్థలాలు లేని పరిస్థితి, చీకటికి వీధి లైట్లు పనిచేయక రాత్రి సమయంలో ప్రమాదాల భయం మొదలయినవి ప్రధాన సమస్యలు. స్థానికులు చెబుతున్నారంటే, "ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజల ఆరోగ్యం, రోడ్డు, వీధుల పరిస్థితి కోసం ఒక్కసారి కూడా ఫీల్డ్ సమీక్ష జరగడం లేదు" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కలానీ వాసులు తక్షణమే మున్సిపల్ అధికారులు డ్రైనేజీ శుభ్రపరచడం, రోడ్ల మరమ్మత్తులు, చెత్త సేకరణ సక్రమం చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. "ఎలాగైనా ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే అధికారుల వెంటనే స్పందన రావడం ప్రజల నమ్మకాన్ని పెంపొందించదు," అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ అధికారుల ప్రజాప్రతినిధులపై నిర్లక్ష్యంను బాగా ప్రతిబింబిస్తోంది. కాలనీల సమస్యలపై పునరాలోచన లేకపోతే, స్థానిక ప్రజల ఆగ్రహం మరింత పెరుగుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# బాకీ కార్డే బ్రహ్మాస్త్రం

- **ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలి**
- **యాచారంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడిందో వివరిస్తాం**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కో మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కో రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కో ఇంటికి ఎంతబాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు అందజేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. నేడు ఉదయం మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులను మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయనున్నారు. దీనికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. వీరితో పాటుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరవనునట్లు తెలిపారు.

# ఎన్నికలలో కమ్యూనిస్టులను ఆదరించండి





- **సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి**
- **భారత రాజ్యాంగాన్ని అవమానించడమే**
- **సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి**

**కురవి, విశాలభారతి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సలిపే కమ్యూనిస్టులను ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. సిపిఐ కొరవి మండల కార్యవర్గ సమావేశం తురక రమేష్ అధ్యక్షతన జరగ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపిలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు జరిపే కమ్యూనిస్టులను ఈ ఎన్నికలలో బలపరచాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై మనువాదుల ప్రతినిధి, సనాతన ధర్మం పేరుతో నిండు కోర్టులో దాడి చేయడానికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, మతోన్మాద ముసుగులో రాజ్యాంగ వ్యవస్థలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా దాడులు చేయడం బిజెపి పదేళ్ల పాలనలో పరిపాటిగా మారిందనీ, ఇలాంటి చర్యలతో రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేయాలని కుయుక్తులను బిజెపి బరి తెగించి అమలు చేస్తుందనీ, ఇలాంటి విధానాలు ప్రజాస్వామ్యానికి తీరని కళంకమని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, దొంతు రామ్మూర్తి, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, రామగోని రవి, కలగూర నాగరాజు, బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వర రావు, బొల్లు వెంకన్న, రేపకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ అయిన బాలుడి ఆచూకీ లభ్యం

**ఒక్క రోజులోనే పట్టుకున్న మంచాల పోలీసులు**


**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

పాఠశాలకు వెళ్లిన 8వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలుడు సోమవారం ఇంటికి తిరిగిరాని సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచాల గ్రామంలో నివాసముంటున్న ఏడుకొండల శ్రీనివాస్ కుమారుడు ఏడుకొండల జయంత్ అదే గ్రామంలో 8 వ తరగతి చదువుతున్నాడు. సోమవారం రోజు ఉదయం 7:30 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయాడు. సాయంత్రం కూడా ఇంటికి రాకపోవడంతో అదృశ్యమైన బాలుడు సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్లల్లో వెతికిన ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం సాయంత్రం మంచాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి మంగళవారం ఉదయం ఎంజీబీఎస్ బస్ స్టాప్‌లో బాలుడు కనిపించాడు. దీంతో బాలుడుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని మంచాల సీఐ మధు తెలిపారు. ఒక రోజులోనే బాలుడిని పట్టుకున్న మంచాల పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నెల్లికంటి రాఘవేందర్ యాదవ్**

**మునుగోడు, విశాలభారతి:**



రైతు పంటతో సాహసం నిరంతరం శ్రమించి సాగు చేసిన పంట పంటకు ఎరువుల కొరత మరొకవైపు పంట చేతికి అందే సమయంలో సకాలంలో వర్షం పడకపోవడం వల్ల పంట చేను వదలిపోయి పంట సగానికిదిగుబడి తగ్గిపోయింది, ఈ సంవత్సరం ఎప్పుడూ లేని విధంగా ఎర్రనల్లి వైరస్ ల బారిన బడిన చేదాకా వచ్చిన పంట చేజారిపోయినా రైతులు మరలా పంటతోసాహసం. రైతంగానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిన విధంగా రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అధిక సాగు చేసిన రైతంగానికి పత్తి పంట మొదటి తీత మొదలయింది. పత్తి పంట చేతికి అందిన తర్వాత పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన దళారులకు అమ్ముకోవలసినపరిస్థితి ఏర్పడుతుంది. చేతికి అందిన పంట మార్కెట్లో అమ్మే సమయంలో గిట్టుబాటు ధర లేకపోయినా పండించిన పంటను భద్రపరచుకునే అవకాశం లేక, తప్పనిసరి పరిస్థితుల్లో సాగు చేసే సమయంలో అనేక పెట్టుబడులు పెట్టి రైతు సాగు చేస్తున్నాడు. పంట నిల్వ చేసుకునే సామర్థ్యం లేక పండించిన పంటను గిట్టుబాటు ధర లేకపోయినా పంటను రైతు అమ్మేస్తాడు. క్వింటాపత్తి మద్దతు ధర 8100ఉండగా,దళాదారులు క్వింటాకు 5500నుండి 6000వరకు కొనుగోలు చేస్తున్నారు ఈ విధంగా రైతంగం ఆర్థికంగా నష్టపోతున్నారు కాబట్టి ప్రభుత్వం దళారీ వ్యవస్థను పూర్తిగా కట్టడి చేసి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతు పండించిన పంటను ఆత్మగౌరవంగా అమ్ముకునే విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ అన్నారు.

# స్టాలిన్ నగర్ సమస్యలు పరిష్కరిస్తా

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**



మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీ కి చెందిన మైనార్టీ నాయకులు కాలనీలోని పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో తలెత్తిన సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,పిఎసి ఛైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ,మంచినీటి కొరత,రోడ్లు, విధి దీపాలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.డ్రైనేజీ, మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని,మియాపూర్ డివిజన్ లోని ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహిన్, యూసుఫ్, ఫిరోజ్, తోసిఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతకానికి గేదెలు మృతి

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అయ్యవారికుంట సమీపంలో అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కలకొండ బిక్షం ,కొత్ర మట్టయ్య,దాసరి సైదయ్య,రావుల శ్రీనులకు చెందిన 4 పాడి గేదెలు,విద్యుత్ షాక్ గురై మృతి చెందడం జరిగింది. సుమారు 2 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఎన్నికల పై బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**బిజెపిలో చేరిన బీసం కృష్ణ**

**చౌటుప్పల్, విశాలభారతి:**

మునుగోడు మండల కేంద్రంలో రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో రామకృష్ణ పురం గ్రామానికి చెందిన బీసం కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి మాజీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు జిల్లా నాయకులు గోలి లింగస్వామినియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్యమండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్ పందుల యాదయ్య మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్ మండల కార్యవర్గ సభ్యులు జల్ల రవితేజ మండల నాయకులు పెరమండ్ల శ్రీరామ్ పులకరం బాలకృష్ణ జుట్టు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు మార్పు అంటే బీసీలకేనా?

- **తండాల గిరిజనుల హక్కులు ఎక్కడ?**
- **కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**
- **ధరావత్ భద్రు నాయక్ ఆవేదన**

**మహబూబాబాద్, విశాలభారతి:**



జిల్లా పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధరావత్ భద్రు నాయక్ తండాల గిరిజనుల తరపున గళమెత్తారు. "మార్పు మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల హక్కులపై మళ్లీ పునరాలోచించాలి. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తూ, తండాలలో 100శాతం లంబాడీలు ఉన్నా గిరిజన రిజర్వేషన్లు ఇవ్వకపోవడం అన్యాయం" అని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరంలో లంబాడీలు చేసిన త్యాగాలను ఆయన గుర్తుచేశారు. "ఆనాడు బ్రిటిష్, నైజాం ఆగడాలను ఎదిరించి గిరిజనులు ప్రాణాలు పణంగా పెట్టారు. ఆ కాంగ్రెస్ పార్టీనే తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి గిరిజన రాజ్యాన్ని అందించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ పాలనలో గిరిజనులే అణగదొక్కబడుతున్నారు అంటే విచారకరం" అని అన్నారు. ఎన్నికల కమిషన్ రిజర్వేషన్ కేటాయింపులో జనాభా ఆధారాన్ని విస్మరించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. "బీసీలు ఉన్న చోట బీసీ రిజర్వేషన్ ఇచ్చి, తండాలలో గిరిజనులు ఉన్నా ఎందుకు రిజర్వేషన్ ఇవ్వడం లేదు? ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఎలక్షన్ కమిషన్ తక్షణమే సవరణ చేసి పాత విధానాన్ని అనుసరించాలి" అని భద్రు నాయక్ డిమాండ్ చేశారు. అలాగే, "మా గిరిజనుల హక్కులను నిర్లక్ష్యం చేస్తే మేము మౌనంగా ఉండం. అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం" అని ఆయన హెచ్చరించారు. తండాల హక్కులు, గిరిజన గౌరవం కోసం కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వం చరిత్రను గుర్తు చేసుకుని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

- **టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్**
- **సామ రామ్మోహన్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

రోడ్డు భద్రత మనందరి బాధ్యతని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు.శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం మల్కం చెరువు వద్ద మంగళవారం రోడ్డు భద్రతపై ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామ రామ్మోహన్ రెడ్డి టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్, అధికార ప్రతినిధి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ ప్రాణభద్రత కోసం హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ద్విచక్ర వాహనదారులకు వివరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనీ,రోడ్డు భద్రత చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా సామాజిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, మాధాపూర్ ట్రాఫిక్ డీసీపీ రోహిత్ గౌడ్ ,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భారత్ గౌడ్,డీసీసీ సెక్రటరీ సురేష్ గౌడ్,శశాంక్ లు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలి

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులశ్రీనివాస్ గౌడ్**
- **బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ**

**మునుగోడు, విశాలభారతి:**



బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని మండల కేంద్రంలో నీ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు, ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటోజి వెంకటాచారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఖబర్దార్ మాధవరెడ్డి మా బీసీల పట్ల మీ కుట్రను మానుకోవాలని హెచ్చరించారు, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు, అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకుపోయి రిజర్వేషన్ కోర్టుకు అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని అడ్డుకునే తీవ్రంగా మండిపడ్డారు, హైకోర్టులో సుప్రీంకోర్టులో న్యాయమైన బీసీ రిజర్వేషన్ వాటాన్ని అడ్డుకోవాలని రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు చూడడం చాలా సిగ్గుమాలిన విషయం అని అన్నారు, 60% ఉన్నటువంటి బీసీలు స్థానిక ఎన్నికలు సర్పంచులు ఎంపిటిసిలు కౌన్సిలర్ కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని చెందినటువంటి మాధవరెడ్డి గోపాల్ రెడ్డి బీసీల నోటి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో. మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకన్న, కొండా మల్లేష్, బక్క కృష్ణయ్య, పంతంగి వెంకన్న, తన్నీరు నందివర్ధన్, బైరవని భానుప్రసాద్, కొమురవెల్లి సాయి, తదితరులు, పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

మంగళవారం రోజు ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమీషనర్ బి. శరత్ చంద్ర వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# లనొప్పి మరణానికి దారితీసింది

**ఎస్సై ఊర సృజన్ కుమార్**

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం నిర్మాల గ్రామానికి చెందిన రాజోజు నరసింహ చారి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా అతని కూతురైన రాజోజు సాహితి వయస్సు 28 సం"రాలు అను ఆమె తలనొప్పి కారణంగా ఇంట్లో ఏ పని చేయకుండా ఉండడంతో తల్లి లక్ష్మి ఎందుకు పడుకుంటున్నావు ఏదైనా పని చేయవచ్చు కదా, అని కోపం చేసినందుకు మనస్థాపం చెంది ఈనెల 4 శనివారం రోజు సాయంత్రం 6:30 గంటలకు పాయిజన్ తీసుకొని కింద పడి ఉండగా, వెంటనే హన్మకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, ఈరోజు ఉదయం 1.00 చనిపోయినదని, ఆమె మరణం పట్ల ఎలాంటి అనుమానం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ లొ దరఖాస్తు ఇవ్వనైనది దీనిపై దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# లింగంపల్లిలో భారీగా గంజాయి పట్టివేత

- చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 45 కేజీల గంజాయి
- పట్టుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు
- ట్రైన్‌లో విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు పక్కా సమాచారంతో దాడి చేసిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు
- రూ.24లక్షల విలువ చేసే 45 కేజీల గంజాయి
- మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- నిందితులపై ఎన్డీపిఎస్ యాక్ట్ కింద కేసు



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల దాడుల్లో దొరుకుతూనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటుచేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. విశాఖపట్నం నుండి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను మాదాపూర్ ఎస్ ఓటీ పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. విశాఖపట్నం నుండి సుమారు 45 కిలోల గంజాయిని నగరానికి తీసుకువస్తున్నారన్న పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్ ఓటీ పోలీసులు లింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద తనిఖీలు చేపట్టారు.విశాఖపట్నం నుండి వచ్చిన ట్రెయిన్‌లో నుండి దిగిన ఓ వ్యక్తితో పాటు మరో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. పంగి వెంకట్, దివ్యారాణి, బుల్కిలను తనిఖీ చేయగా వారి వద్ద ఉన్న కాలేజీ బ్యాగుల్లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 45 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసిన చందానగర్ సీఐ విజయ్ దర్యాప్తు చేపట్టారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో సీసీ రోడ్లకు రూ. 10 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- అభివృద్ధి పనులకు చార్మినార్ జోనల్ కమిషనర్ ఆమోదం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ 11 పరిధిలోని ఆయా డివిజన్లలో అత్యవసరంగా నిర్మించాల్సిన సీసీ రోడ్ల పనుల మంజూరుకై ఎమ్మెల్యే ఇటీవల చార్మినార్ జోనల్ కమిషనర్ ను కలిసి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యర్థన మేరకు మైలార్‌దేవపల్లి, రాజేంద్రనగర్ డివిజన్లతో సహా పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనుల కోసం జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ రూ పది కోట్లు శాంక్షన్ జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో రోడ్ల దుస్థితి ఒకటి అన్నారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా సీసీ రోడ్ల మంజూరు కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 10 కోట్ల విలువైన పనులకు త్వరితగతిన ఆమోదం తెలిపిన చార్మినార్ జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# డ్రైనేజీ శుభ్రత చేసిన భూక్య రవి నాయక్

**బయ్యారం, విశాలభారతి:**



బయ్యారం గ్రామ పంచాయతీ లో డ్రైనేజీలు చెత్తతో నిండిపోవడంతో మురుగునీరు రహదారుల పైకి వస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న వేళ, యువ నాయకుడు భూక్య రవి నాయక్ స్వయంగా కసరత్తు చేసి చెత్తను తొలగించారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకై ఆయన ముందడుగు వేసి శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషంగా నిలిచింది. డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్రజల సమస్యే నా బాధ్యత. డ్రైనేజీలు క్రమం తప్పకుండా శుభ్రపరిస్తేనే గ్రామం ఆరోగ్యవంతంగా ఉంటుంది" అని రవి నాయక్ పేర్కొన్నారు. ఆయన చర్యను గ్రామ పెద్దలు, యువత ప్రశంసించారు. ప్రజలతో కలిసి సేవ చేయడమే నిజమైన నాయకత్వం అని ఆయన సందేశం గ్రామమంతా మార్మోగింది.



# సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన కమిషనర్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

మంగళవారం శంషాబాద్ పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాలు యందు అన్ని విభాగాల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఇట్టి సమావేశంలో వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రల జారీ, ఎల్ ఆర్ ఎస్, భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్టైస్మెంట్, పన్నుల వసూలు కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిధ లక్ష్యాల సాదన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, రిపైర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట మరియు సంరక్షణ పై సమీక్షించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం



**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలోపోషణ మాసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషక ఆహారం ఆకుకూరలు, తాజా కూరగాయలు, పాలు, పండ్లు, ఐరన్ కాల్షియం లభించే నువ్వులు, పల్లీలు, బెల్లం, తీసుకోవాలి అన్నారు. తదనంతరం పిల్లల మరియు తల్లుల బరువును పరీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు కొమ్ము మంగ, మేకపోతుల రేణుక, చింతల శ్రీలత, మరియు తల్లులు,గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**దేవరుప్పుల, విశాలభారతి:**

పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండలం,లక్ష్మణ్ తాండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బానోతు సుజాత,బానోత్ శోభ,భీమిలి,బికోజి,తదితరులు పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత ఇవే మా ప్రధాన లక్ష్యాలని,ఈ నమ్మకం కారణంగానే ప్రజలు ఇతర పార్టీలను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నారని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజల్లో ఉండి పనిచేయాలని,ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని పెంచి,కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేయాలని,ప్రజల సేవే మా రాజకీయ ధ్యేయమని తెలిపారు.



# ఏ.టి.సి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**మణుగూరు, విశాలభారతి :**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ప్రారంభించిన ఏ టి సి కేంద్రాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. ఏ టి సి లో పెండింగ్ పనులను గురించి వాటి పురోగతి విషయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొడించుకోవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ పెంచుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతిదీ మన నిత్య జీవితంలో ఉపయోగపడేలా తయారుచేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి, సూపరిటెండెంట్ టి ఎన్, జ్యోతి రాణి, ఏటిఓలు శ్రీనివాసరావు, జి వి కృష్ణారావు, నర్సయ్య, వేణుగోపాల్, ఏ టి సి సిబ్బంది పూర్ణచందర్రావు, సూనాథ్ అశోక్, శ్రావణి, చందు తదితరులు పాల్గొన్నారు.

# సోమారం నివాసికి డాక్టరేట్ ప్రదానం

**తొర్రూర్, విశాలభారతి:**



'చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న, నా చదువు నిరర్థకంబు గుణసంయుతులెవ్వరు మెచ్చరెచ్చట' అన్నాడు భాస్కర శతకకర్త. భాస్కరుడు చెప్పిన మాటలను తు.చ. తప్పకుండా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమవారం గ్రామ నివాసి గద్దల అనిల్ కడుపేద కుటుంబంలో పుట్టి పెరిగి, ఎన్ని సమస్యలు ఎదురైనా చదువును విడిచిపెట్టకుండా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి చేతుల మీదుగా పీహెచ్డీ తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు గద్దల అనిల్. సోమారం గ్రామం, లో 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు తొర్రూరులో, 5, 6 తరగతులు శారద హైస్కూల్లో, 10వ తరగతి కొండాపూర్‌లో పూర్తి చేశాడు. ఆ తరువాత ఇంటర్మీడియట్ సిఇసి విద్యను ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జేఏసీ నర్సంపేటలో పూర్తి చేసుకొని డిగ్రీ బి ఏ హెచ్ టి పి విద్యను నిజాం కళాశాలలోను, ఎం.ఏ. తెలుగు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, టి.పి.టి. విద్యను నంద్యాల, ఎం.ఫిల్. విద్యను మద్రాసు విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. 'సరబాదముఖ్యప్రాణ్ రావు రచనలు సమగ్ర పరిశీలన' పేరుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డా. రజనీ గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథం సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. అంతటితో ఆగకుండా తాను చదివిన చదువు నలుగురికి ఉపయోగపడేలా నిజామాబా ద్ లో ఉన్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ లో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా సోమారం గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, బంధుమిత్రులు, ఫ్రెండ్స్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పారిశుద్ధ్య కార్మికులను అభినందించాలి

**సికింద్రాబాద్, విశాలభారతి:**

బౌద్ధ నగర్ జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మంగళవారం వారాసిగూడ పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించగా పూజకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. దసరా నవరాత్రులు ముగిసిన అనంతరం నవరాత్రులలో అను దినం జిహెచ్ఎంసి సిబ్బంది పారిశుద్ధ్యంలో అనేక మంది కార్మికులు వీధులలో మండపాల వద్ద పరిశుభ్రతను అందిస్తూ పండుగ సమయాల్లో వర్షాలకు సైతం లెక్కచేయకుండా వాళ్ల ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి వాళ్లు పండుగలకు కూడా దూరంగా ఉంటూ వారు చేసిన సేవలు అభినందించదగినవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, సూపర్వైజర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి:**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా కొత్తపేట కరెంట్ ఆఫీస్ వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్బ చంద్ర శేఖర్ గుప్త, IVF ప్రధమ మహిళ ఉప్పల స్వప్న ,IVF మహిళ విభాగ్ రాష్ట్ర ప్రెసిడెంట్ చందా భాగ్య లక్ష్మి మానిమాల , పద్మ ,పద్మజ, గోలి సరిత, పోలా అర్చన కావ్య, చందా సుధాకర్, సామా జగన్నాథం సునీత ,భార్గవి, దాక్షాయిని ఆర్య వైశ్య క్లబ్ అధ్యక్షుడు రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎంపీపీ,జడ్పిటిసి లతోపాటు అన్ని స్థానాలు గెలవాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైందన్నారు. తొర్రూరు మండల ఎంపీపీ జెడ్పిటిసి తోపాటు గ్రామాలలో ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలో చేసిందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ దయమని, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా వివరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడే నాయకులను పార్టీ గుర్తిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు బూత్ స్థాయి,గ్రామాలలో సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,మొగుళ్ళ అశోక్ గౌడ్,చిత్తలూరి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, చెవిటి సధాకర్, శ్రీనివాస్ రెడ్డి,అచ్చిరెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నల్లమాస సమ్మయ్య,జలగం శ్రీనివాస్, ధరావత్ సోమన్న, రవీంద్ర చారి, రామ్ రెడ్డి,విక్రమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, వల్లపు మల్లయ్య,సురేందర్ రాజు,కోట సుదర్శన్, మహబూబ్ రెడ్డి, హరీష్, బిజ్జాల అనిల్, రమేష్ గౌడ్, నరేష్ రెడ్డి, దీకొండ మధు,అరవింద్, ఎనగందుల శ్రీను, యూత్ నాయకులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,బానోతు అభిరాం నాయక్, బి.మహేష్ యాదవ్, గిరిధర్, సంతోష్‌నాయక్, సతీష్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను కలిసిన క్యామ మల్లేష్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్ నంది హిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్, కేటీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురి మధ్య పార్టీ కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలపై స్నేహపూర్వకంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో బాటసింగారం రైతు సహకార సంఘం మాజీ అధ్యక్షులు చేకూరు భరత్ పాటు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరి లింగం పేరు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

యాచారం మండలంలోని నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా కొంగరి లింగం సోమవారం జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఆయన పేరును నమోదు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో యాచారం మండలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ లాఠీ దెబ్బలకు సైతం తట్టుకున్నారు. మండలంలోనే మేజర్ గ్రామపంచాయతి నందివనపర్తిలో ఎంపీటీసీ అభ్యర్థిగా రెండు సార్లు పోటీ చేశారు. పేదరికం కారణం రెండు సార్లు ఓటమి చెందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా తాను ఎంచుకుంటే బరిలో నిల్చోవాలని కోరుకుంటున్నానీ తెలిపారు. పార్టీకి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి ఎల్లవేళ కట్టుబడి ఉంటానని నందివనపర్తి ఎంపీటీసీ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ బీ ఫారం ఇస్తే ఎంతటి కష్టమైన ఓర్చుకొని విజయకేతనం ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# అమ్మవారి ఒడి బియ్యం మహిళలకు శ్రీరామరక్ష

**సికింద్రాబాద్, విశాలభారతి:**



మాతా నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయిన సందర్భంగా అమ్మవారిని సాగనంపిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం పార్సిగుట్ట,అశోక్ నగర్‌లో మహిళలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడం జరిగిందని బౌద్ధ నగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరికి కుంకుమ పసుపు గాజులు, జాకెట్ వస్త్రాలను అందజేసి అనంతరం నవరాత్రులలో అమ్మవారి ధరించిన వస్త్రాలను స్థానికులకు అందజేయడం జరిగిందని స్వరూప గౌడ్ తెలిపారు. అనంతరం ఒడిబియ్యంతో చేర్చిన నైవేద్యాన్ని సహ పంక్తి భోజనాలను కూడా మహిళలందరూ కూడా స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయినారని మహిళలకు అమ్మవారికి పోసిన వడిబియ్యమే వారి కుటుంబాలకు శ్రీరామరక్షఅని స్వరూప గౌడ్ తెలిపారు.

# చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

## మల్ రెడ్డి రంగారెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

ఎల్‌బీ నగర్ నియోజకవర్గానికి చెందిన బి.ఎన్. రెడ్డి డివిజన్ టీచర్స్ కాలనీకి చెందిన యువకుడు పోలే చంద్రశేఖర్ అమెరికా రాష్ట్రం టెక్సాస్‌లోని డల్లాస్ నగరంలో గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో మృతి చెందడం తీవ్ర విషాదానికి దారితీసింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఇబ్రహింపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం బి.ఎన్. రెడ్డి నగర్‌లోని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తర్వాత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఈ కష్ట సమయంలో ప్రభుత్వం మరియు పార్టీ తరపున అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రయత్నిస్తాము" అని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా జి హెచ్ యం సి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జయపాల్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, వినయ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
హైదరాబాద్
బుధవారం
08 అక్టోబర్ 2025
CINEMA

# శతదినోత్సవం చూసిన 'జయం మనదేరా'

'జయం మనదేరా' సినిమాకు ముందు 'ప్రేమించుకుందాం రా, ప్రేమంటే ఇదేరా, కలిసుందాం రా' వంటి చిత్రాలతో ఘనవిజయాలు చూశారు వెంకటేశ్. ఆ 'రా' సెంటిమెంట్ తోనే 'జయం మనదేరా' అన్న టైటిల్ తో జనం ముందుకు వచ్చారు. తొలి చిత్రం 'ఎన్ కౌంటర్'తోనే దర్శకునిగా మంచి మార్కులు సంపాదించిన శంకర్ 'జయం మనదేరా'కు డైరెక్టర్. శంకర్ చిత్రాల్లో అట్టడుగు వర్గాల వారి పక్షాన నిలచి పోరాడే కథానాయకుల పాత్రలే ప్రధానంగా ఉండేవి. అదే తీరున 'జయం మనదేరా' కథ కూడా రూపొందింది. ఈ చిత్రానికి పరుచూరి బ్రదర్స్ రచన మరింత వన్నె తెచ్చింది. వందేమాతరం శ్రీనివాస్ బాణీల్లో రూపొందిన పాటలు విశేషాదరణ చూరగొన్నాయి. 2000 సంవత్సరం సంక్రాంతి సంబరాల్లో 'కలిసుందాం రా'తో బిగ్ హిట్ పట్టేసిన వెంకటేశ్ ఆ యేడాది అక్టోబర్ 7న విడుదలైన 'జయం మనదేరా'తోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు.జయం మనదేరా' చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.రామానాయుడు సమర్పణలో డి.సురేశ్ బాబు నిర్మించారు. అప్పటికే వెంకటేశ్ తో 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, పవిత్రబంధం, పెళ్ళిచేసుకుందాం, రాజా' వంటి సూపర్ హిట్స్ చూశారు సౌందర్య. వెంకటేశ్ సౌందర్య జంట 'జయం మన దేరా'లోనూ ప్రేక్షకులకు కనువిందు చేసింది. ఈ సినిమాతో వెంకటేశ్, సౌందర్య పెయిర్ మరో హిట్ ను తమ ఖాతాలో వేసుకోవడం విశేషం. రాయలసీమ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన చిత్రాలకు అప్పట్లో విశేషాదరణ ఉండేది. 'జయం మనదేరా' కూడా అదే తీరున సాగింది. ఇందులో తండ్రీకొడుకులుగా వెంకటేశ్ ద్విపాత్రాభినయం చేయగా, తండ్రికి జోడీగా భానుప్రియ నటించారు. ఈ సినిమాను పరిశీలించి చూస్తే 'బాహుబలి' మొదటి భాగం కథ ఇలాగే ఉంటుంది. యాభై రోజుల దాకా రికార్డ్ స్థాయిలో ప్రదర్శితమైన 'జయం మనదేరా' తరువాత చప్పబడిపోయింది. ఏది ఏమైనా ఆ యేడాది టాప్ గ్రాసర్స్ లో ఒకటిగా నిలచింది చిత్రం. ఈ సినిమాతో జయప్రకాశ్ రెడ్డి బెస్ట్ విలన్ గానూ, ఝాన్సీ బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్ గానూ నంది అవార్డులు అందుకున్నారు. ఈ చిత్రాన్ని తమిళంలో అర్జున్ హీరోగా 'మణికంఠ' పేరుతో రీమేక్ చేశారు.




## శోభితతో నాగ చైతన్య లవ్ స్టోరీ అలా మొదలైందట..!

అక్కినేని యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగ చైతన్య అక్కినేని హీరోగా తండేల్ తో సూపర్ సక్సెస్ కొట్టిన తర్వాత తన నెక్స్ట్ సినిమాలతో తాను బిజీగా ఉన్నాడు. అంతే కాకుండా రీసెంట్ గానే నటి శోభిత ధూళిపాళని పెళ్లి చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి అసలు తమ లవ్ స్టోరీ ఎలా మొదలైంది అనేది రివీల్ చేసాడు. నటుడు జగపతిబాబు టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా లో తాను మాట్లాడుతూ ఒక ఇన్స్టాగ్రామ్ పోస్ట్ నుంచి తమ పరిచయం మొదలైనట్టుగా తెలిపాడు. తాను ఓ పోస్ట్ చేస్తే దానికి శోభిత రిప్లై ఇచ్చింది అని అక్కడ నుంచి ఇద్దరి నడుమ మెసేజ్ లు మొదలై తమ లవ్ స్టోరీ పుట్టినట్టుగా అసలు విషయం అందులో రివీల్ చేసాడు. దీనితో ఈ ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీ ఫ్యాన్స్ లో వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం నాగ చైతన్య విరూపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో సాలిడ్ థ్రిల్లర్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## విశ్వక్ సేన్, కేవీ అనుదీప్ కాంబోలో ఫంకీ

టాలీవుడ్ యువ నటుడు విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్నతాజా చిత్రం 'ఫంకీ'. వరుస ఫ్లాప్‌లతో సతమవుతున్న విశ్వక్ ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాకు జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌ను అక్టోబర్ 10న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుంది.



## భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న బాహుబలి: ది ఎపిక్

తెలుగు సినిమాను ప్రపంచానికి పరిచయం చేసిన ఐకానిక్ బ్లాక్ బస్టర్ సినిమా 'బాహుబలి' మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఇటీవల 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీ రీ రిలీజ్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమా (బాహుబలి: ది ఎపిక్) అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్ట్‌గా అక్టోబర్ 31, 2025న ప్రపంచవ్యాప్తంగా రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో రీ ఎడిటింగ్ పనులు దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు రాజమౌళి. మరోవైపు ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి క్లారిటీనిచ్చాడు నిర్మాత శోభు యార్లగడ్డ. ఈ సినిమా రన్‌టైం మొదట 5 గంటల 27 నిమిషాలు అని టాక్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై శోభు మాట్లాడుతూ.. బాహుబలి: ది ఎపిక్ 3 గంటల 40 నిమిషాల రన్‌టైం(అటు ఇటుగా)తో రాబోతున్నట్లు ప్రకటించాడు. అలాగే బాహుబలి పార్ట్ 1 ముగిశాక ఇంటర్వెల్ ఉంటుందని ఇంటర్వెల్ అనంతరం పార్ట్ 2 స్టార్టవుతుందని శోభు తెలిపాడు.








## ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో రెండు కొత్త మల్టీప్లెక్స్‌లు

హైదరాబాద్ సినీ ప్రేక్షకులను అలరించేందుకు రెండు కొత్త మల్టీప్లెక్స్‌లు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇందులో ఒకటి ఓడియన్ సినిమాస్ కాగా.. మరోకటి ఏఎంబీ సినిమాస్ ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్‌తో కలిసి సూపర్ స్టార్ మహేశ్ బాబు ఏఎంబీ సినిమాస్ అనే మల్టీప్లెక్స్‌ను రన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఫ్రాంచైజీని మరింత ముందుకుతీసుకువెళుతూ.. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఏఎంబీ సినిమాస్‌ని తీసుకురాబోతున్నారు. క్రాస్ రోడ్స్‌లోని ఓడియన్ మాల్‌కి ఎదురుగా రాబోతున్న ఈ మల్టీప్లెక్స్ ప్రస్తుతం చివరిదశకు చేరుకుంది. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం వచ్చే ఏడాది సంక్రాంతికి చిరంజీవి నటిస్తున్న మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమాతో లాంచ్ కాబోతుందని తెలుస్తుంది. మొత్తం 7 స్క్రీన్లతో రూపుదిద్దుకుంటున్న ఈ థియేటర్‌లో ప్రతి ఒక్కటీ అత్యుత్తమ వీక్షణ అనుభూతిని అందించేలా తీర్చిదిద్దుతున్నారు. అత్యాధునిక ప్రాజెక్షన్ టెక్నాలజీ, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సౌకర్యవంతమైన ప్రీమియం సీటింగ్‌తో గచ్చిబౌలి ఏఎంబీని మించిన స్థాయిలో దీనిని నిర్మిస్తున్నట్లు సమాచారం.



## నవ్వులు పూయించేలా మిత్రమండలి

టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా మిత్రమండలి అనే సినిమాను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తుండగా.. సప్త అశ్వ మీడియా వర్క్స మరియు వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక NM కథానాయికగా నటించబోతుంది. ఈ చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.